ChimataMusic.com

## ఇది మేఘసందేశమో.. అనురాగ సంకేతమో!!

**చిత్రం: ఏడంతస్తుల మేడ (1980)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీత రచయిత: రాజశ్రీ**

**సంగీతం: చక్రవర్తి**

---

పల్లవి:

ఆ.. హా.. అహా..

ఆహాహాహా.. ఆ ఆ ఆ హా..

ఇది మేఘసందేశమో.. అనురాగ సంకేతమో!!

ఆ అ ఆ.. ఇది మేఘసందేశమో.. అనురాగ సంకేతమో!!

చిరుజల్లు కురిసింది విను వీధిలో..

చిరుజల్లు కురిసింది విను వీధిలో..

హరివిల్లు విరిసింది తొలి ప్రేమలో!!

ఇది మేఘసందేశమో ఓ ఒ ఓ..అనురాగ సంకేతమో!!

చరణం 1:

ఆహా హా హా ఆ అ ఆ..

ఆహా హా హా ఆ అ ఆ..

వెల్లువలా పొంగె నా పాల వయసు..

పల్లవి పాడేను నా మూగ మనసూ..

వెల్లువలా పొంగె నా పాల వయసు.. ఆ అ ఆ..

పల్లవి పాడేను నా మూగ మనసు!!

నీ పాట నా పాట కావాలని..

ఆ నింగి ఈ నేల కలవాలని!!

చినుకులు వేసాయి ఒక వంతెనా..

చినుకులు వేసాయి ఒక వంతెన

కలిసిన హృదయాలకది దీవెన!!

ఇది మేఘసందేశమో.. అనురాగ సంకేతమో!!

**చరణం 2:**

తడిసిన తనువేదో కోరింది స్నేహం..

కలిగెను జడివానలో నాకు దాహం

తడిసిన తనువేదో కోరింది స్నేహం.. ఆ అ ఆ..

కలిగెను జడివానలో నాకు దాహం!!

నీ చెంతలో నేను మరవాలనీ..

నీ కంటిలో పాప కావాలని!!

వలపులు చేశాయి వాగ్దానము.. హ అ ఆ..

వలపులు చేశాయి వాగ్దానము..

మనకివి సిరులింక కలకాలము!!

ఇది మేఘసందేశమో.. ఓ ఒ ఓ.. అనురాగ సంకేతమో!!

చిరుజల్లు కురిసింది విను వీధిలో..
చిరుజల్లు కురిసింది విను వీధిలో..
హరివిల్లు విరిసింది తొలి ప్రేమలో!!

ఇది మేఘసందేశమో.. ఓ ఒ ఓ.. అనురాగ సంకేతమో!!